ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 02 జూన్, 2024 | పేజీలు : 04

## నేటి నుంచి అంగన్వాడీలు పునః ప్రారంభం



4 లో

# రోహిణికార్తె ఎండలతో జనం ఉక్కిరిబిక్కిరి...

**జూన్ 8వరకు దంచి కొట్టనున్న ఎండలు**
**జగిత్యాలలో భానుడి ప్రతాపానికి**
**20 బైకులు దగ్ధం**



**ప్రజాపక్షం / జగిత్యాల జిల్లా ప్రతినిధి :** రోహిణి కార్తె ఫలితంగా మరో వారం రోజులు ఎండలు దంచి కొట్టను న్నాయి. పక్షం రోజుల కార్తె కావడం వల్ల మే 25న రోహిణి కార్తె ప్రవేశించి వారం రోజులు గడువగా జూన్ 8 అంటే మరో వారం రోజుల్లో ఈ కార్తె సమయం ముగి యనుండగా ఈ సమయంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే పరిస్థితులు కనబడుతున్నాయి. ఉదయం 10 గంటల నుండే ఎండలు దంచి కొడుతుండగా ప్రజలు ఎక్కువగా బయటికి రావడం లేదు. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ధర్మపురి మండలం నేరేళ్ల, కోసు నూరి పల్లి, వెల్గటూర్ మండలం, తదితర ప్రాంతాల్లో సుమారు 48 డిగ్రీలు దాటిందన్న వార్తలు రావడంతో జనాలు ఎండలకు బయటకు రావడానికి జంకుతున్నారు. మద్యాహ్నం సమయంలో జగిత్యాల పట్టణం రోడ్ల వెంబడి జనాలు లేక వ్యాపార సముదాయాలు వెలవెలబోతు న్నాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల ద్విచక్ర వాహన మెకానిక్ తిట్ల అన్వేష్ ఇంటి ఆవరణలో ఎండ వేడిని తట్టుకోలేక దాదాపుగా 20ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్దం కాగా, ఇంటిలోని సామాగ్రి కూడా భానుడి ప్రతాపానికి ఆహుతి అయ్యాయి. సుమారు 10లక్షల వరకు ఆస్తి నష్టం సంబవించినట్లు బాధితుడు తెలిపాడు. ఎండల ప్రభావంతో అధిక వేడి గాలులు, తీవ్రమైన ఎండ, అగ్ని ప్రమాదాలు, ఉక్కపోతతో జనం ఇబ్బంది పడుతు న్నారు. రోహిణి నక్షత్రం చంద్రునికి సంబంధించిన నక్షత్ర రాశిగా పరిగణించబడుతుండడం మూలంగా సూర్యభగ వానుడు రోహిణి నక్షత్రంలో ప్రవేశించినప్పుడు చంద్రుని చల్లదనం తగ్గనుంది. దీంతో కొన్ని ప్రదేశాల్లో రాత్రిపగలు అనే తేడా లేకుండా తీవ్రమైన వేడి ఉంటుందని, ప్రస్తుతం రోహిణి కార్తె జరుగుతున్నందున సూర్యభగవానుడు రోహిణి నక్షత్రంలోకి ప్రవేశించినప్పుడు వేడి రోజురోజుకు పెరుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. రోహిణి కార్తె లోని ఎండలకు రోళ్లు, రోకళ్లు పగులుతాయని మన పూర్వీ కులు చెప్పిన విషయాలు ఈ సందర్భంగా గుర్తుకు వస్తు న్నాయి. వేసవిలో ఉండే ఎండల వేడినే తట్టుకోలేమంటే ఇక ఎండాకాలంలో చివరి కార్తె అయిన రోహిణి లో ఎండలతీ వ్రత అధికంగా ఉండి వేడి గాలులతో జనాలు ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు మద్యాహ్నం 12 నుండి సాయంత్రం 6 వరకు బయటకి వెళ్లకుండా ఇంట్లో చల్లటి ప్రదేశంలో ఉండి, నీళ్ల ఎక్కువగా త్రాగాలని అధికా రులు సైతం సూచిస్తున్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సర్వం సన్నద్ధం





## ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఆదివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో నిర్వహించ బోయే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ అను రాగ్ జయంతి జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. శని వారం సాయంత్రం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పా ట్లను అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్ క్షేత్రస్థాయిలో పరి శీలించారు. కార్యాలయ సిబ్బంది అందరూ వేడుకలకు హాజరు కావాలని అన్నారు. వేడుకలు సజావుగా నిర్వహించేం దుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట పరిపాలన అధికారి రాంరెడ్డి, పర్యవేక్షకులు వేణు, తది తరులు ఉన్నారు.

# ఆత్మీయ సమ్మేళన ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్




**ప్రజాపక్షం/వేములవాడ :** పట్టణంలో శ్రీ రాజరాజే శ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలతో కలసీ పాల్గొ న్నారు.ప్రభుత్వ విప్ ను వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారు ఘనంగా సత్కరించారు. మాట్లాడుతూ శ్రీ రాజ రాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్న సత్ర సంఘం వారు మరో వసంతంలోకి అడుగుపెడుతున్న సంద ర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు స్వర్గీయ కోటగిరి వెంకటేశం, ఏగిని మురళి ఆర్యవైశ్య సంఘానికి అందించిన కృషిని మరవలేనిది అన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల పాత్ర మరువలేనిదని వారు సమాజసేవలో ముందుంటురాన్నారు. ప్రభుత్వప రంగా ఆర్యవైశ్యులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని చెప్పారు. ఆర్యవైశ్యులకు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్మన్ మాధవి, వైస్ చైర్మన్ మహేష్, తదితులున్నారు.

# రైతు బీమా నామినీ వివరాలు సేకరణ

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అంకతి రాజన్న ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా, మృతి చెందిన రైతు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి శనివారం నామినీ మల్లవ్వ ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా తదితర వివరాలను పరిశీలించి, మృతుని కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇన్సూరెన్స్ డబ్బులను అందించేందుకు ఉన్నతాధికారులకు పత్రాలను పంపనున్నట్లు ఏఈవో హరీష్ తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అంకతి రాజన్న, గుమ్మల రమేష్, ఆరె రమేష్, మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఉచిత కోచింగ్ గడువు పెంచాలి

ప్రజాపక్షం/జగిత్యాలజిల్లా ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన షెడ్యూల్ కులాల విద్యార్థులకు నిరుద్యోగులకు అందిస్తున్న ఉచిత కోచింగ్ గడువు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం రోజున రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు వినతి పత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ఉచిత కోచింగ్ జూలై 2వ తేది వరకు పొడగించారు. నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు ధన్యవాదాలు తెలిపారు.

## కొండగట్టు అంజన్న సన్నిధిలో ఎంఎల్ఏ పూజలు



ప్రజాపక్షం/మల్యాల : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో హనుమాన్ పెద్దజయంతి సందర్భంగా శనివారం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వెంట మల్యాల ఎంపిపి ఆగంతం రవళి వంశీధర్, పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ గౌడ్, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని పాల్గొన్నారు.

## పట్టుకున్న ఇసుక డంపు బహిరంగ వేలం

ప్రజాపక్షం/మల్లాపూర్ : ఎలాంటి అనుమతులు లేకుండా మండలంలోని వాల్గొండ గ్రామంలోని కొనుగోలు కేంద్రం సమీపంలో నిల్వ చేసిన 10 ట్రిప్పుల ఇసుక డంపును పట్టుకున్నట్లు తహశీల్దార్ వీర్ సింగ్ శనివారం తెలిపారు. కాగా పట్టుకున్న ఇసుక డంపుకు ఈ నెల మూడో తేదినా సోమవారం రోజున 11గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి గల వ్యక్తులు వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

## సిపిఆర్ చేసిన వ్యక్తికి సన్మానం

ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని కాచాపూర్ గ్రామానికి చెందిన పాలోజు మల్లాచారి గత మూడు రోజుల క్రితం ఉపాధిహామీ పని వద్ద పనులు చేస్తూ స్పృహ కోల్పోయి పడిపోవడంతో పక్కనే ఉన్న గట్టు నాగరాజు గ్రహించి సంబంధిత వ్యక్తికి సిపిఆర్ చేసి ఆసుపత్రికి తరలించారు. బాధితుడు క్షేమంగా ఉండడంతో సిపిఆర్ చేసిన వ్యక్తి నాగరాజును శనివారం ఉపాధిహామీ కూలీలు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.

# పాఠశాలల ప్రారంభానికి ముందే నిర్వహణ నిధులు విడుదల చేయాలి



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం జూన్ 12 నుంచి ప్రారంభమవుతున్న నేపథ్యంలో ముందే పాఠశాల నిర్వహణ నిధులు విడుదల చేయాలని రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ జాలి మహేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్లు, మిడ్‌డే మీల్స్ రిజిస్టర్లు, డైలీ అటెండన్స్ రిజిస్ట్రుల్లు, డస్టర్లు, చాక్‌పీసులు, వైట్‌పేపర్స్ బండిల్స్, వార్షిక ప్రణాళికలు, టీచర్ డైరీలు, ప్రొగ్రెస్ కార్డుల మార్కుల రిజిస్టర్లు, లీవ్ అకౌంట్ బుక్స్, వేతన బిల్లులు చేయడానికి ఆన్‌లైన్ ఖర్చులు, చిన్నచిన్న రిపేర్లు ఇతర సామాగ్రి కొనుగోలు చేయుటకు డబ్బులు అవసరముంటాయని, అదే విధంగా బడిబాట కార్యక్రమానికి కరపత్రాలు, బ్యానర్స్ ప్రింట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. విద్యాసంవత్సరంలో ప్రారంబానికి ముందే తెలంగాణ అవతరణ దినోత్సవం నిర్వహించుట, స్వాతంత్ర, గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతిలు వేడుకలు నిర్వహించడానికి నిధులు అవసరముంటాయని, ఈ నిధులన్నీ పాఠశాల నిర్వహణ గ్రాంట్ నుంచి ప్రధానోపాధ్యాయులు ఉపయోగించుకుంటారని తెలిపారు. కానీ ఈ నిధులను ప్రభుత్వం ఆరు, ఏడు నెలలకోసారి, లేదంటే ఆర్థిక సంవత్సరం ముగింపులో చెల్లింపులు చేస్తారన్నారు. ఈ విధంగా చేయడం వల్ల ప్రధానోపాధ్యాయులకు ఆర్థిక భారం పడుతోందన్నారు. ఏ సామాగ్రి లేకున్నా కష్టమే అవుతుందని, విద్యపై పెట్టే పెట్టుబడికి భావి భారత పౌరులను తయారు చేసే పాఠశాలలు బలోపేతంగా ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖను నిర్వహిస్తున్నారు కాబట్టి గత సర్కారు విధానాలను స్వస్తి పలికి సత్వరమే పాఠశాల నిర్వహణ గ్రాంట్ నిధులను విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి ఏమీ జరగలేదు




ప్రజాపక్షం/మెట్ పల్లి : బిఆర్ఎస్ ప్రభుత్వంలో సామాన్యమైన ప్రజలకు అభివృద్ధి జరిగింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తుల భరత్ అన్నారు. పట్టణంలోని శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు సాయిరెడ్డి, విమర్శలు చేస్తున్నారని అన్నారు. మీరు ప్రాతనిత్యం వహస్తున్న కొండ్రికర్ల గ్రామ బ్రిడ్జి కొరకు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తో బాండ్ పేపర్ రాయించి ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు పూర్తి కాలేదని అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ 100 రోజుల్లో తెరిపిస్తానని చెప్పి ఇప్పటివరకు ఆ ఉసు ఎత్తలేని మీరు అభివృద్ధి గురించి మాట్లాడడం చాలా సిగ్గుచేటు, ఖాదీ బోర్డు చైర్మన్ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఖాదీ భూమలు అమ్ముకోవడం చాలా విడ్డూరంగా ఉంది. వెల్లుల్ల రోడ్డులో ఖాదీ స్థలంలో నూతన షాపుల నిర్మాణం చేశారు. ఆ షాపులకు ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా మున్సిపల్ రావాల్సిన పనులను ఎగ్గొట్టారు. దళిత బంధు ఇప్పిస్తానని చెప్పి కమిషన్ ఇచ్చిన వారికి దళిత బంధు మంజూరు చేయించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి, ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు తోటి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ప్రారంభించేదుకు ఓ కమిటి వేయడం జరిగింది. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి చూసి బిఆర్ఎస్ పార్టీ నుండి వలస కాంగ్రెస్ పార్టీ చేరడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల నరేష్, రమేష్, నాగరాజ్, భూమేష్, రేవంత్, తదితురులు పాల్గోన్నారు.

## క్రషర్‌కు విద్యుత్ అనుమతులివ్వడం లేదని కార్యదర్శిపై తిట్ల పురాణం



ప్రజాపక్షం/శంకరపట్నం : మండల పరిధిలోని కాచాపూర్ గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా తాజా మాజీ సర్పంచ్ 2021 సంవత్సరంలో క్రషర్ నిర్మాణ పనులకు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఎలాంటి సంబంధం లేకుండా సర్పంచ్ అనుమతులు జారీ చేశారు. అనుమతులన్నీ ఆసరా చేసుకుని క్రషర్ నిర్వాహకులు గ్రామ శివారులో క్రషర్ నిర్మాణ పనులను ప్రారంభించారు. సంబంధిత ఉన్నత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో క్రషర్ నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా క్రషర్ నిర్మాణ పనులకు విద్యుత్ సదుపాయం, క్రషర్ నిర్మాణం కోసం అనుమతులను ఇవ్వాలని క్రషర్ నిర్వాహకులు స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శిని డిమాండ్ చేయగా పంచాయతీ కార్యదర్శి ఎన్నికల్ కోడ్ ఉన్నందు వల్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి అనుమతులను జారీ చేయరాదని తెలపడంతో శనివారం గ్రామంలో ఆ పంచాయతీ కార్యదర్శిపై తిట్ల పురాణం కురిపించారు. ఏది ఏమైనా సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి క్రషర్ నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని అనుమతులు లేని క్రషర్ నిర్మాణ పనులను రద్దు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బడిబాటలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలి

ప్రజాపక్షం/ఇచ్చోడ : బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానిక తాహసీల్దార్ తుకారాం అన్నారు. జూన్ 3 నుంచి 19 వరకు అన్ని గ్రామాల్లో బడి బాట నిర్వహిస్తూ విజయవంతం చేయాలనీ ఆయన కోరారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యా లయంలో వివిధ శాఖల సమన్వయ కమిటీ సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పథకాలు, ఉచిత దుస్తు లు, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనాలు, డిజిటలైజేషన్ తరగతులు, నాణ్యమైన విద్యపై మాతృమూర్తులకు స్పష్టంగా వివరించాలీ ఆయన స్పష్టం చేశారు. పిల్లలు తక్కువగా ఉన్న పాఠశాలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాథోడ్ ఉదయ్ రావ్, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సాయి ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఉమా రాణి, ఏపీవో నరేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మను తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుకు డిజిటల్ మొబైల్ స్కానర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : జగిత్యాలలో విద్యుత్ బిల్లు వేరియేషన్ సదుపాయాన్ని సంబంధిత శాఖ అధికారులు ప్రారంభించారు. ఎలక్ట్రిసిటి బిల్లుకు డిజిటల్ మొబైల్ స్కానర్‌ను విద్యుత్ శాఖ ఏఈ భూమయ్య ఆవిష్కరించారు. ఈ కొత్త ఆలోచన రావడం పట్ల వినియోగదారులు భూమయ్యను అభినందిస్తున్నారు. మొబైల్ స్కానింగ్ ద్వారా వాణిజ్య వినియోగదారులకు ఆన్‌లైన్‌లో బిల్లులు జారీ చేస్తూ ప్రజలకు వాణిజ్య వ్యాపార వినియోగదారులకు కొత్త సదుపాయాన్ని కలిగించారు. ఈ సదుపాయాన్ని వారు ఉన్న చోటే మొబైల్ ద్వారా ఎలక్ట్రిసిటి బిల్లు కట్టుకోవచ్చని విద్యుత్ అధికారులు తెలిపారు. జగిత్యాలలో శనివారం ఈ సదుపాయాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏవో భూమయ్య, సబ్ ఇంజనీర్ దయాకర్, రమేష్, లైన్ ఎగ్జిక్యూటివ్ రాజమల్లు, మధుసూధన్, ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రజలకు, కార్యకర్తలకు దశాబ్ది ఉత్సవాల శుభాకాంక్షలు

ప్రజాపక్షం/హుజురాబాద్ : జూన్ 2 తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ పేర్కొన్నారు. ఇట్టి ఉత్సవాలను దశాబ్ది ఉత్సవాలుగా ఘనంగా జరుపుకోవాలని చెప్పారు. 10 సంవత్సరాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న, ప్రజలు ఆకాంక్షించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. వేడుకలను ప్రతి గ్రామానా కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. కాంగ్రెస్ శ్రేణులు తెలంగాణ డే ఉత్సవాల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త భాగస్వామ్యం కావాలన్నారు.

## మంత్రి పొన్నంకు చిగురుమామిడి కాంగ్రెస్ శ్రేణుల స్వాగతం



ప్రజాపక్షం/చిగురుమామిడి : అమెరికా పర్యటన దిగ్విజయంగా ముగించుకుని తిరిగి తెలంగాణపై అడుగుపెట్టిన రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు చిగురుమామిడి మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో శనివారం ఉదయం కాంగ్రెస్ శ్రేణులతో హైదరాబాద్ తరలివెళ్లి ఘన స్వాగతం పలికారు. వేకువజామునే విమానాశ్రయానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ షాబొద్దీన్, నాయకులు అందె సురేష్, ఠాకూర్ దిలీప్ సింగ్ పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎంపిపి

ప్రజాపక్షం/కొత్తపల్లి: మండల స్థాయి క్రికెట్ పోటీలను కొత్తపల్లి ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ ప్రారంభించారు. కొత్తపెల్లి మండలంలోని ఆసిఫ్‌నగర్ గ్రామంలో మాజీ ఏఎంసి చైర్మన్ రెడ్డవేణి మధు నిర్వహిస్తున్న మండల స్థాయి టోర్నమెంట్ శనివారం జడ్పిహెచ్ పాఠశాలలో ప్రారంభించారు. ఖాజీపూర్ నాగులమల్యాల మధ్య జరగనున్న మొదటి మ్యాచ్‌కు ఎంపిపి టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపిపి పిల్లి శ్రీలత మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, క్రీడల ద్వారా స్నేహభావం పెంపొందించాలన్నారు. నిర్వాహకులు రెడ్డవేణి మధు మాట్లాడుతూ మొదటి బహుమతి రూ.15 వేలు, రెండో బహుమతి రూ.8 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు సాబీర్, ఎంపిటిసి దావ కమల మనోహర్, మాజీ ఎంపిటిసిలు కడారి శ్రీనివాస్, పెంచాల ఆంజనేయులు, నాయకులు పెంచాల తిరుపతి, జుట్టు దేవేందర్, గాలిపెల్లి రవీందర్, బోలుసాని ఆంజనేయులు, భూస కరణాకర్, కటుకం కరుణాకర్, కుమార్ , రాజుల మణి, కాలియప్ప, నరేష్ తదితరులున్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** రైతులు విత్తనాల కోసం వచ్చినప్పుడు ఎలాంటి మోసాలు చేయవద్దు అని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎఒ మధులత తెలిపారు. సిర్పూర్ టి మండల కేంద్రంలో శనివారం రోజున విత్తనాల దుకాణాలను స్థానిక ఎస్ఐ ధీ కొండ రమేష్, ఆర్ఐ ముబీన్ తో కలిసి తనిఖీ చేసి దుకాణంలోని విత్తనాలను, రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మధులత మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తన షాపు యాజమాన్యం విత్తనాలు నిలువ, ధరల పట్టికల బోర్డు లను ఏర్పాట్లు చేయాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు అందజేయాలని సూచించారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

**ప్రజాపక్షం/మందమర్రి :** దశాబ్ది తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించుకుందామని మందమర్రి ఏరియా వర్క్ షాప్ డిజిఎం నాగరాజు నాయక్ అన్నారు. సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను కార్మికులు, కార్మికుల కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# అధికారులకు సన్మానం

**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శ్రీరాంపూర్ ప్రాంతం నుండి ఉత్తమ అధికారిగా ఎన్నికైన డివై ఎస్ఇ ఆర్కె 7 ఉద్యోగి కొజా వెంకట రాము ను కొత్తగూడెంలో సన్మానించడం జరుగుతుందని డిజిఎం పర్సనల్ పి. అరవిందరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే శ్రీరాంపూర్ లో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జనరల్ మజ్దూర్ ఎస్‌డిఎల్ ఆపరేటర్ ఆర్కె5 సీదిరాల మల్లారావు కు ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి చేతుల మీదుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకల కార్యక్రమంలో సాయంత్రం ప్రగతి మైదానంలో సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.

# మరో వారం రోజులు సెలవులు పొడగించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా వేసవి ఎండల తీవ్రత ఎక్కవగా ఉన్నందువల్ల ఇంటర్ మీడియట్ విద్యార్థులకు మరో వారం రోజులు సెలవులు పొడిగించాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు ఎంబడి.చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసారు.శనివార ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత మరో వారం రోజులు ఉండనుందని తెలిసిన సందర్భంగా ఇంటర్ విద్యార్థులకు మరో వారం రోజులు సెలవులు ప్రకటిస్తే బాగుంటుందని ఆయన అన్నారు.

# మండుతున్న ఎండలు... అల్లాడుతున్న జనం

## ఉగ్రరూపం దాల్చుతున్న భానుడు... నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** గత నాలుగు రోజుల నుండి పట్టణంలోని ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎండలు మండిపోతుండటంతో జనం తల్లడిల్లిపోతున్నారు. గాలిలో తేమ శాతం తగ్గిపోవడంతో ఉక్కపోత వల్ల గ్రామాల్లో ప్రజలు తమ ఇంటి ఆవరణలోని చెట్ల నీడను ఆశ్రయిస్తున్నారు. ఇళ్లల్లో ఫ్యాన్లు, కూలర్ల గాలికి సైతం ఉక్కపోత తగ్గకపోవడంతో చల్లటి చెట్ల నీడకు చేరుతున్నారు. రోజువారి కూలీ పనులు చేసుకొని జీవించే వారు సైతం ఉదయాన్నే 6 గంటలకు పనులకు వెళ్లి 10 గంటలకల్లా తిరిగి వచ్చేస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు దుకాణాల్లో ఒక్క గిరాకీ కూడా లేకపోయినా చిరు వ్యాపారులు చెట్ల నీడన, గొడుగుల కింద ఇబ్బందులు పడుతూ మరీ వ్యాపారాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. చేసేదేమీ లేక తలపై టవల్ కట్టుకొని పెద్ద గొడుగు నీడగా ఏర్పాటు చేసుకొని తమ వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఎండ వేడిమి ఉన్నా, వడగాలులు వీస్తున్నా సరే గొడుగు నీడనే కూర్చొని ఉదయం నుంచి సాయంత్రంవరకు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వేసవి ఎండలు ప్రారంభం నుంచి మరీ విపరీతంగా ఉండటంతో ప్రజలు బయటికి వచ్చేందుకు జంకుతున్నారు. అత్యవసరం అయితే తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ప్రజలు బయటికి వస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు మాత్రమే ప్రజలు నిత్యావసరాలు, ఇతరత్రా పనుల నిమిత్తం పట్టణానికి వచ్చి వెంటనే తిరిగి వెళ్లిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ప్రధాన రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు ఉపశమనం కోసం శీతల పానీయాలు, కొబ్బరినీళ్లను తాగుతున్నారు. గత నాలుగు రోజుల నుండి ఎక్కువ వేడి ఉండడంతో ప్రజలు అవసరమైతేనే బయటికి రావాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎక్కువ నీటితో పాటు చల్లని రసాలను ఎక్కువగా తాగాలని కోరుతున్నారు.

# వరి కొయ్యలను కాలిస్తే ఏమౌతుంది...



**ప్రజాపక్షం/సోన్ :** వరి కొయ్యలను కాల్చడం వల్ల జరిగే లాభనష్టాలను వ్యవసాయ విస్తానధికారి జాదవ్ అంబాజీ శనివారం వివరించడం జరిగింది.వీరు మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరుగుతుందని,విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుందని ముఖ్యంగా నత్రజని,పాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి దిగుబడి తగిపోతుందని.భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోవడంలో పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతిని మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోతాయని, పొలాల్లో తిరిగే పాములు, ముంగీసలు, ఉడుములు, నెమళ్లు, తొండలు ఇలా అనేక రకాల జీవరాశులు చనిపోయే ప్రమదం ఉందని అన్నారు.దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటు గట్లు,మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కూడా ఒక్కోసారి బుగ్గిపాలవుతున్నాయి.ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు,కల్లాలు దగ్గరే ఉంటే ధాన్యం,పోలలో ఉండే పైపులు,కరెంట్ తీగలు కాలిపోయే ప్రమాదం కూడా ఉంది.వరి కొయ్యలు కలియదున్నడం వల్ల సేంద్రీయకర్బన శాతం పెరిగి 510 శాతం దిగుబడి పెరుగుతుందని,దుక్కిదున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ట్ చల్లితే అవశేషాలు మురిగి పోషకాలు అందుబాటులో వస్తాయని,డిఏపి వాడకం సగం వరకు తగ్గుతుంది.కలియదున్నడాం వలన ఎకరానికి టన్ను ఎరువు తయరవుతుందని రైతులు వీటి గురించి తెలుసుకొని వరి కొయ్యలను కాల్చొద్దని అన్నారు.

# ప్రమాద రహిత సింగరేణి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** సింగరేణిలో ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి ప్రమాద రహిత సింగరేణి కొరకు కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి అన్నారు. శనివారం ఆర్కె 7 గనిలో నిర్వహించిన ఫాటల్ ఫ్రీ జూన్ 2024 ప్రత్యేక భద్రత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ మాసంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని కోరారు. ప్రమాద రహిత జూన్ నెలగా తీర్చిదిద్దడానికి రక్షణతో ప్రతి ఒక్కరు పనిచేయాలని సూచించారు. ఈ ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు కార్యక్రమాలు జూన్ 1 నుండి జూన్ 30 వరకు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్క గని విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు అధికారులు తప్పనిసరిగా సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ కు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. పనిలో నైపుణ్యాన్ని సాధించి ఉత్పత్తిని పెంచే దిశగా ప్రయాణించాలని సూచించారు. ఆర్కె 7 గనిని ఒక బంగారపు గని గా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. అనంతరం గని గ్రూప్ ఏజెంట్ మాలోతు రాముడు మాట్లాడుతూ క్రమశిక్షణ, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఎన్. శ్రీధర్, ఇంచార్జ్ ఏరియా రక్షణాధికారి అమర్నాథ్ రెడ్డి, గని రక్షణాధికారి రవిశంకర్, పిట్ ఇంజనీర్ ప్రవీణ్, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీశ్వర్ రావు, పిట్ కార్యదర్శి బీర రవీందర్ పాల్గొన్నారు.

# ఆరోపణలు కాదు.. అభివృద్ధి పై దృష్టిసారించండి..!




**ప్రజాపక్షం/రామగిరి :** ప్రతిపక్షం నేతల పై అర్ధరహిత విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకులు మానుకుని అభివృద్ధి పై దృష్టి సారించాలని హితవు పలికారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీ. ఆర్. ఎస్ నాయకులు మాట్లాడారు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి లో రామగిరి మండలంలో నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయడం సరికాదన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసుకున్నారని, వారికి నోటీసులు ఇచ్చి మార్కింగ్ చేస్తే వారే తొలిగించేవారన్నారు. ఆలా చేయకుండా జే. సీ. బీ లతో మనుష్యులు ఉండంగానే కూలాగొట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అదే అగ్ర వర్ణాలకు చెందిన వారివైతే కూలాగొట్టేవారా.. అని ప్రశ్నించారు.కొందరు కాంగ్రెస్ నాయకులు జడ్పి చైర్మన్ పుట్ట మధు పై అవాకులు.చేవాకులు మాట్లాడుతున్నారని మరో మారు అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కోర్ట్ పరిధిలో ఉన్నా విషయాలను పదేపదే ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మీ వద్ద ఏమైనా ఆదారాలుంటే కోర్టుకు సమర్పించాలన్నారు. మరోమారు చౌకబారు ఆరోపణలు చేస్తే ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదని వెల్లడించారు. ఓ నాయకుడు తన పదవికి ఎసరు రావడంతో కాపాడుకునేందుకు ప్రక్క మండలంలో జరిగిన సంఘటన పై అక్కడ ఎం జరిగిందో అసలు ఏమి తెలుసుకోకుండా అసత్యపు ఆరోపణలు చేయడం శోచనీయం అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, మాజీ వైస్ ఎంపిపి కొట్టె భూమయ్య, మాజీ ఏ ఎం సి డైరెక్టర్ గుర్రం లక్ష్మీ మల్లు, మాజీ సర్పంచ్‌లు తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, సీనియర్ నాయకులు నీలం శ్రీనివాస్, ఆకుల రమేష్ పాల్గొన్నారు.

# ఉద్యమకారునికి అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే ఉద్యమాల పురిటిగడ్డ బొమ్మనపల్లి గ్రామానికి అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రామంలో నిర్వహిస్తున్న తెలంగాణ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారుడు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన గంప సంపత్ కుమార్‌కు ఆహ్వానం అందింది. ఆయన తెలంగాణ విద్యావంతుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. ఆనాటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో గంప సంపత్ కుమార్ చురుగ్గా పాల్గొన్నారు. బొమ్మనపల్లి గ్రామంలోని వెయ్యి మంది మహిళలతో హుస్నాబాద్ వరకు పాదయాత్ర, వందరోజుల నిరాహార దీక్షలు, తెలంగాణ ఉద్యమ కలా సహకారానికి అనేక రకాల కార్యక్రమాలకు రూపకల్పన చేసి పాల్గొన్నారు. ఆనాడు చేసిన సేవలకు గుర్తుగానే రాష్ట్ర ప్రభుత్వం శతాబ్ది ఉత్సవాకు ఆహ్వానించినట్లుగా తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల పటిష్టత కు ప్రధానోపాధ్యాయుల తో పాటు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు కలసి సమన్వయముతో పనిచేయాలని పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. పెద్దపల్లి లోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రధానోపాధ్యాయులు పాఠశాల కమిటీ చైర్మన్ల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఈ నెల 3వ తేది నుండి జరుగు బడిబాట కార్యక్రమం లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. పెద్దపల్లి మండల విద్యాధికారి సురేందర్ కుమార్ మాట్లాడుతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాల తో పాటు యూనిఫామ్ లు పంపిణికి సిద్ధంగా ఉన్నాయని తెలియజేశాడు. ఈ కార్యక్రమం లో అప్పన్నపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, ఏపీఎం సంపత్ తో పాటు సీఆర్పీలు,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీల చైర్మన్‌లు పాల్గొన్నారు.

# 8న జాతీయ లోక్ అదాలత్



**ప్రజాపక్షం/సిర్పూర్ టి :** ఈ నెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జ్ అజయం ఉల్లం తెలిపారు. సిర్పూర్ టి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో పోలీస్ అధికారుల సమావేశంలో న్యాయమూర్తి అజయం ఉల్లం పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని, కక్షదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించుకోవాలని, రాజీమార్గమే రాజమార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజనగర్ డిఎస్‌పి కరుణాకర్, సిర్పూర్ టి ఎస్ఐ ధీ కొండ రమేష్, కాగజనగర్ టౌన్, రూరల్, కౌటాల, ఈస్‌గాం, దహెగాం చింతనమానేపల్లి, పెంచికల్ పేట్ ఎస్ఐలు పాల్గొన్నారు.

# నేటి నుంచి అంగన్వాడీలు పునః ప్రారంభం

ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా శనివారం నుంచి అంగన్వాడీలో పునః ప్రారంభం అయ్యాయని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మే ఒకటో తారీకు నుంచి మే 31 వరకు అంగన్వాడి కేంద్రాలలో ఒక పూట బడి నిర్వహిస్తూ ఆయాకు 15 రోజులు టీచర్కు 15 రోజులు చొప్పున సెలవులు ప్రకటించడం జరిగింది. ఆయా సెలవుల్లో ఉన్నప్పుడు టీచర్ సెలవులో ఉన్నప్పుడు ఆయాతో విధులు నిర్వహింప చేయడం జరిగింది. అలాగే ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుంది. దానిలో భాగంగా పెరుగుదల పర్యవేక్షణ కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సెక్టార్ మీటింగ్లు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు చెక్కపల్లి సెక్టర్ లో అంగన్వాడీ టీచర్లకి ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడి బడిబాట కుటుంబ సర్వే పెరుగుదల పర్యవేక్షణ పూర్వ ప్రాథమిక విద్య పాలు గుడ్లు బియ్యం పప్పు నూనె పోపు దినుసులు కురుకురే బాలామృతం నిలువల గురించి పరిశీలించడం జరిగింది. అలాగే తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో స్థానిక వైద్యాధికారి దీప్తి పాల్గొని మహిళలకు సంబంధించి వస్తున్నటువంటి గర్భాశయ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే జీవనశైలి వ్యాధులు బిపి, షుగర్ లాంటివి ఏ విధంగా నియంత్రించుకోవాలి మంచి ఆహార పదార్థాలు ఏ విధంగా తీసుకోవాలి అనే విషయం గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావోలో భాగంగా ఆడపిల్లలు నిష్పత్తి పెంచడానికి సంస్థాగత డెలివరీలు పెంచడానికి త్రైమాసిక పరీక్షలు చేయించుకోకవడం గురించి వివరించడం జరిగింది. చెక్కపల్లిలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ నిర్మల సిరిసిల్ల ప్రాజెక్టులోని తంగళ్ళపల్లిలో జరిగిన కార్యక్రమంలో సిడిపిఓ అలేఖ్య, మెడికల్ ఆఫీసర్ దీప్తి, సూపర్వైజర్ సుస్మిత, డిహెచ్ కోఆర్డినేటర్ రోజా, జండర్ స్పెషలిస్ట్ దేవిక తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతిలో ప్రభుత్వ విప్



ప్రజాపక్షం/వేములవాడ : వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో పెద్ద హనుమాన్ జయంతిని పునస్కరించుకొని శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ భక్త ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నారు. హనుమాన్ దేవాలయాలు లేని గ్రామాలు లేవని ఆ స్వామి వారు గ్రామస్తులకు ఎలాంటి కీడు జరగకుండా భూత ప్రేత పిశాచాలను పారదోలే విధంగా గ్రామానికి ధైర్యాన్ని కల్పిస్తారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులు



ప్రజాపక్షం / ముస్తాబాద్ : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన తొండల శ్రీనివాస్ గాయంతో ముస్తాబాద్లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో చేరగా, డాక్టర్లు ఎడమ కాలును తొలగించారు. వారి కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న అదే కాలనీకి చెందిన జక్కుల నూతన్, నేర్లస్వామి, బత్తుల నగేష్, సొల్ల క్రాంతి, బత్తుల శ్రావణ్, బత్తుల గణేష్, బత్తుల రాజశేఖర్లు వారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించారు.

## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండాలి

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : రైతులకు అనువుగా ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ అధికారులు ఎరువుల దుఖాణంలలో ఎల్లారెడ్డిపేట సీబ శ్రీనివాసగౌడ్ అధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు.శనివారం రోజు రికార్డులు స్టాక్ వివరాలు పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటుందన్నారు.వ్యవసాయ అధికారులు సమన్వయం చేసుకుంటు ఎరువుల కొరత లేకుండా చూడాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.పత్తివిత్తనాలు అందుబాటులో ఉంచాలని అధిక ధరలకు విక్రయిస్తే వారిపై పీడి యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని పోలీసు అధికారులు,వ్యవసాయ అధికారి భూంరెడ్డి.ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ హెచ్చరించారు.మండల వ్యాప్తంగా ఉన్న ఫెర్టిలైజర్ షాపులలో ఈ దాడులు నిర్వహించారు.

## ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలి



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : సుల్తానాబాద్ పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పద్మశాలి యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ నిశాంత్ పుట్టిన రోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా యువ సంకల్ప ఫౌండేషన్ వెన్నుముకగా వ్యవహరిస్తున్న మా నిశాంత్ పుట్టినరోజు ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటున్న మహోన్నత వ్యక్తి తుమ్మ నిశాంత్ అని ఎవరికీ ఆపద ఉన్న వారి భుజం తట్టి నిలిచే వ్యక్తి నిశాంత్ అని ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ దివ్యంగుల మధ్యన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పుట్టినరోజులు అంటే ఇలాంటి అంగులు ఆడంబరాలు చేసుకోకుండా ఆకలితో కడుపునిండా అన్నం పెడితే ఆ పుణ్యమే వేరని అన్నారు ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోశాధికారి తుమ్మ వెంకటేశం. సభ్యులు , మిత్రులు. ఆషాడపు క్రాంతి కుమార్, దేశెట్టి రమేష్, వెనగంటి వరుణ్ తేజ్,భగవాన్,సెంటరించార్జ్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తన కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/మంథని : ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న క్రమంలో విత్తన కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పలు విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. దుకాణాల్లో పత్తి విత్తనాల స్టాక్, రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఒకే బ్రాండ్ విత్తనాలను బ్లాక్ చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదన్నారు. విత్తన ప్యాకెట్లను ఎమ్మార్పీ ధరకే అమ్మాలని ఆయన సూచించారు. అధిక ధరలకు విత్తనాలను అమ్మినట్లు తేలితే లైసెన్స్లు రద్దు చేయడంతో చర్యలు తీసుకుంటామన్నారు.ప్రస్తుతం పత్తి విత్తనాల అమ్మకాలు మొదలు కాలేదని, రైతులు ఒకే బ్రాండ్ వెంట పడరాదని అన్నారు. అన్ని బీజీ 2 హైబ్రీడ్ ఒకే దిగుబడి ఇస్తాయని, పంటల యాజమాన్య పద్ధతులు సరిగ్గా పాటించాలని ఆయన సూచించారు. డీలర్ల వద్ద కొనుగోలు చేసే విత్తనాలకు రశీదులు తీసుకోవాలని, గ్రామాల్లో విడిగా అమ్మే విత్తనాలను కొని మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. స్థానిక వ్యవసాయ అధికారులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రిషన్ హెల్త్డే



ప్రజాపక్షం / గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలలో సూపర్వైజర్ ఆధ్వర్యంలో ఎన్హెచ్డి వన్ న్యూట్రిషన్ హెల్త్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క బరువులు ఎత్తులు, భుజం చుట్టుకొలత గర్భిణీ స్త్రీల బరువులు తీసి తల్లులకు పిల్లల యొక్క పెరుగుదల పర్యవేక్షణపై అవగాహన కల్పించి, ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు బాలామృతం, ఎగ్స్ పంపిణీ చేయడం జరిగింది. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు, పెద్దలు ఎండ, వడ తగలకుండా తీసుకోవాలిసిన జాగ్రత్తలు గురించి తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, అంగన్వాడీ టీచర్స్ ఎం. నర్మద, ఆయా జమున, ఆశా కార్యకర్తలు వకుళ, స్వప్న, గర్భిణీలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు



ప్రజాపక్షం/లోకేశ్వరం : లోకేశ్వరం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులలో గల పత్తి మొక్కజొన్న,వరి విత్తనాల నిల్వలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక.ప్రతీ ఎరువుల దుకాణాలలో విత్తన నిల్వలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్,స్టాక్ బోర్డులు ఖచ్చితంగా రోజు వారిగా మెయింటేన్ చేసుకోవాలని సూచించారు.రైతులు లైసెన్సు కలిగిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలియజేశారు.

## మేలో ఆర్.జి-3 ఏరియా బొగ్గు ఉత్పత్తి 94 శాతం

ప్రజాపక్షం /రామగిరి : మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా వివరాలను ఆర్.జి3 జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ఎ.పి.ఎ ఇంఛార్జి జీ.ఎం బి.సత్యనారాయణ శనివారం ఒకప్రకటన ద్వారా తెలియజేశారు.ఆర్.జి3 జి.ఎం ఎన్.సుధాకర రావు మాట్లాడుతూ మే నెలలో ఆర్.జి3 ఏరియాకు నిర్దేశించిన 5.48 లక్షల టన్నులకు గాను 5.16 లక్షల టన్నులు అనగా 94 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు నిర్దేశించిన ఓ.బి (మట్టి) 31.30 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 30.67 క్యూబిక్ మీటర్లు అనగా 98 శాతం మట్టిని వెలికి తీయడం జరిదనని, మరియు 7.66 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఎ.పి.ఎ ఇంఛార్జి జి.ఎం బి. సత్య నారాయణ మాట్లాడుతూ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా మే నెలకు నిర్దేశించిన 0.92 లక్షల టన్నులకు గాను 0.88 లక్షల టన్నులు అనగా 96 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 0.87 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలన్నారు.

## ఉత్తమసేవల ద్వారానే గుర్తింపు



ప్రజాపక్షం / ధర్మపురి : ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పదని, తన సర్వీస్లో అందించిన సేవల ద్వారానే తగిన గుర్తింపు లభిస్తుందని జిల్లా డిప్యూటీ డిఎంఅండ్హెచ్వో డా. శ్రీనివాస్ నీలారపు అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల పిహెచ్సిలో నర్సింగ్ ఆఫీసర్గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఇందిర క్రీస్తు కుమారి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్గా ఇందిర క్రీస్తు కుమారి నిబద్ధతతో పని చేశారని అభినందించారు. రోగులు, తోటి సిబ్బందితో స్నేహ భావంతో ఉంటూ సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో విధులు నిర్వహించారని ఆమెను నర్సింగ్ సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం శాలువాలు,పూలమాలలతో ఇందిరా క్రీస్తు కుమారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. అవంతిక, డా. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోకో క్యాంపులో పూజలు

ప్రజాపక్షం/ సుల్తానాబాద్ : హనుమాన్ జయంతి సందర్భంగా కేలో ఇండియా కో కో క్యాంప్ లో శనివారం కోకో గురువు గాజుల రాయమల్లు పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులందరూ ప్రతిరోజు శ్రద్ధగా ఆటను నేర్చుకొని మన సుల్తానాబాద్ కు మన జిల్లాకు రాష్ట్రానికి అలాగే దేశానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు తెలియజేయడం జరిగింది , అదేవిధంగా కేలో ఇండియా క్యాంపు కోచ్ గెల్లుమధుకర్ యాదవ్ ని అభినందించారు , ఈ కార్యక్రమంలో పి ఈ టి ప్రణయ్ కుమార్, క్రీడాకారులు, సీనియర్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.